# సీతారాముల కళ్యాణ మహోత్సవం

గంగాధర, ఏప్రిల్ 29 (ఇంద్ర ప్రభ ) : కరీంనగర్ జిల్లా గంగాధర మండలం వెంకటాయపల్లి గ్రామంలో శ్రీ సీతారాముల విగ్రహ ప్రతిష్ఠాపనతో పాటు కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య బుధవారం అతి వైభవంగా నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక వేడుకలకు చొప్పదండి నియోజకవర్గ ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డా. మేడిపల్లి సత్యం ముఖ్య అతిథిగా హాజరయ్యారు.కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు ఆలయ అర్చకులు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రతిష్ఠించిన శ్రీ సీతారామచంద్రమూర్తుల విగ్రహాలకు ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తి భావంతో కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. వేద మంత్రోచ్చారణల నడుమ జరిగిన ఈ మహోత్సవం గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నింపింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం మాట్లాడుతూ గ్రామాల్లో ఇలాంటి ధార్మిక కార్యక్రమాలు నిర్వహించడం వల్ల సమాజంలో ఐక్యత పెరిగి, ప్రజలు సంతోషంగా జీవించే వాతావరణం ఏర్పడుతుందని అన్నారు. శ్రీ సీతారాముల ఆశీస్సులతో చొప్పదండి నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షించారు. ప్రజల సంక్షేమం, గ్రామాభివృద్ధి దిశగా తన వంతు కృషి ఎల్లప్పుడూ కొనసాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంకిడి సంధ్య రామచంద్ర రెడ్డి, ఎస్సై వంశీ క్రిష్ణ, మాజీ సర్పంచ్ ఉప్పుగండ్ల రామ్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.







# పలు సమస్యలపై హైకోర్టు పోర్ట్ పోలియో జడ్జిని కలిసిన బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

రాజన్నసిరిసిల్ల జిల్లా,ఏప్రిల్ 30,ఇంద్రప్రభ : వేములవాడ కోర్టులో నెలకొన్న పలు సమస్యలపై బుధవారం రోజున వేములవాడ న్యాయవాదుల సంఘం నూతన అధ్యక్షులు పిట్టల మనోహర్ ఆధ్వర్యంలో... కార్యవర్గం తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి, రాజన్న సిరిసిల్ల జిల్లా పోర్ట్ పోలియో జడ్జి తుకారాంజిని హైకోర్టులో మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సన్మానించి, రాజన్న లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కార్యవర్గం వేములవాడ కోర్టులో నెలకొన్న పలు సమస్యలను న్యాయమూర్తికి విన్నవించడం జరిగింది. దానికి న్యాయమూర్తి సానుకూలంగా స్పందించి, సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం హైకోర్టు న్యాయమూర్తులు లక్ష్మణ్ని, ఈవి వేణుగోపాల్ని, శ్రీనివాసులని, టీఎస్ఎల్ఎస్ఎ మెంబర్ సెక్రటరీ పంచాక్షరిని, బార్ కౌన్సిల్ మెంబర్స్ పొన్నం అశోక్ గౌడ్, రఘునాథ్, చంద్రకళ, కిరణ్ కుమార్ జి, హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షులు సురేందర్ రెడ్డి లను మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సన్మానించి,లడ్డు ప్రసాదాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేములవాడ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పుప్పాల భాను కృష్ణ, జాయింట్ సెక్రెటరీ కనికరపు శ్రీనివాస్,కోశాధికారి జెట్టి శేఖర్, సీనియర్ ఈసీ సభ్యులు కటకం జనార్ధన్, జూనియర్స్ సభ్యులు ఉల్లెందుల అనిల్ పాల్గొన్నారు.

# గుండె శస్త్రచికిత్స కోసం.... పసికందు కుటుంబానికి రూ. 50 వేల ఆర్థిక సాయం అందించిన ఎస్ఐ గురుక మహేష్



రాజన్నసిరిసిల్ల జిల్లా,ఏప్రిల్ 30,ఇంద్రప్రభ : కర్తవ్య నిర్వహణలో బాధ్యతాయుతమైన అధికారిగానే కాకుండా, కష్టాల్లో ఉన్న వారికి ఆపన్నహస్తం అందించే మానవతావాదిగా కోనరావుపేట మండలం, వెంకట్రావుపేటకు చెందిన సబ్ ఇన్స్పెక్టర్ గురుక మహేష్ ధర్మపురిలో విధులు నిర్వహిస్తూ, తన సొంత గ్రామంలో మరోసారి తన గొప్ప మనసును చాటుకున్నారు. గుండె సంబంధిత సమస్యతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఓ పసికందు శస్త్రచికిత్స కోసం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న ఆ కుటుంబానికి ఆయన ఆశాకిరణంగా మారారు.?వెంకట్రావుపేట గ్రామానికి చెందిన ఓ పసికందు గుండె శస్త్రచికిత్స అవసరమై, ఆర్థిక స్తోమత లేక,ఆ కుటుంబం తీవ్ర ఆందోళనలో ఉన్న విషయం ఎస్ఐ గురుక మహేష్కు తెలిసింది. సమాచారం అందుకున్న వెంటనే చలించిపోయిన ఆయన, ఏమాత్రం ఆలస్యం చేయకుండా స్పందించారు. వ్యక్తిగతంగా రూ. 50,000/- మొత్తాన్ని చెక్కు రూపంలో సిద్ధం చేసి, స్వయంగా బాధిత కుటుంబం ఇంటికి వెళ్లి, ఆ ఆర్థిక సహాయాన్ని అందించారు. ఎస్ఐ చూపిన ఈ చొరవతో ఆ కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమై, ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.?ఈ సందర్భంగా గ్రామస్తులు, స్థానికులు మాట్లాడుతూ.. "పోలీస్ విధుల్లో ఎన్నో ఒత్తిళ్లు, బాధ్యతలు ఉన్నప్పటికీ, ఒక పసికందు ప్రాణాన్ని కాపాడాలనే సంకల్పంతో ముందుకు వచ్చి,సాయం చేయడం ఎంతో గొప్ప విషయం. కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడంలో ఆయన చూపే చొరవ అభినందనీయం" అని కొనియాడారు. "ఇలాంటి అధికారులు సమాజానికి నిజమైన బలం. మానవత్వం ఇంకా బ్రతికే ఉంది అని చెప్పడానికి ఇదొక నిదర్శనం" అని గ్రామ పెద్దలు తెలిపారు. ఒక అధికారిగా మాత్రమే కాకుండా, ఒక బాధ్యతాయుతమైన వ్యక్తిగా ఎస్ఐ గురుక మహేష్ చేసిన ఈ సాయంపై ప్రశంసల వర్షం కురుస్తున్నాయి.

# నాంపల్లి చెరువు పనులకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ రూ. 2.69 కోట్లతో... నాంపల్లి చెరువు సుందరీకరణకు శ్రీకారం



రాజన్నసిరిసిల్ల జిల్లా, ఏప్రిల్ 30,ఇంద్రప్రభ : వేములవాడ మున్సిపల్ పరిధిలో..అభివృద్ధి పనులు వేగవంతం అయ్యాయి. ఇందులో భాగంగా నాంపల్లి చెరువు బండ్ సుందరీకరణ పనులకు రూ. 2 కోట్ల 69 లక్షల వ్యయంతో శంకుస్థాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఆయనతో పాటు మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, మున్సిపల్ కమిషనర్ తదితర అధికారులు పాల్గొన్నారు.?ఈ సందర్భంగా విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.... నాంపల్లి చెరువు సుందరీకరణ పనులకు గురువారం రోజున అంకురార్పణ చేయడం జరిగిందని, ఇది పట్టణ పర్యాటక రంగానికి ఊతమిస్తుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా చెరువులను సుందరీకరించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ముసి నది ప్రక్షాళనకు కంకణం కట్టుకున్నామని చెప్పారు. గతంలో కబ్జాకు గురైన హైదరాబాద్ చెరువులు, కుంటలను ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రక్షించి, వాటిని అభివృద్ధి చేస్తున్నామని స్పష్టం చేశారు. హైదరాబాద్లోని బతుకమ్మ కుంటను ఏ విధంగా అభివృద్ధి చేశారో మనందరం చూశామని, అదే స్ఫూర్తితో రాష్ట్రవ్యాప్తంగా కబ్జాకు గురైన చెరువులు, కుంటలను పునర్జీవనం చేస్తున్నామని ఆయన తెలిపారు.నాంపల్లి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి సన్నిధిని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని, రాజన్న సన్నిధికి వచ్చే భక్తులు ఇక్కడ సేదతీరేలా ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. రాజన్న ఆలయ అభివృద్ధి కోసం రూ. 150 కోట్లను కేటాయించామని, వేములవాడ గుడి చెరువు, మూలవాగులో మురికి నీరు కలవకుండా రూ. 10 కోట్లతో పైపులైన్ నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు. అలాగే, పట్టణంలో రూ. 16 కోట్లతో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరుస్తున్నామని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో కబ్జాకు గురైన చెరువులను, కుంటలను కాపాడుకుంటూనే, వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతామని విప్ ఆది శ్రీనివాస్ హామీ ఇచ్చారు.

# పదో తరగతి ఫలితాల్లో... వాణీ విద్యాలయం 100 శాతం ఉత్తీర్ణతతో ఘనవిజయం 578 మార్కులతో టాపర్గా లక్ష్మీకార్తికేయన్...అభినందించిన కరస్పాండెంట్స్ బద్దం అనంతరెడ్డి, పిల్లి మహేష్



రాజన్నసిరిసిల్ల జిల్లా, ఏప్రిల్ 30,ఇంద్రప్రభ : బుధవారం రోజున విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో... వేములవాడలోని వాణీ విద్యాలయం అద్భుత ప్రతిభ కనబరిచి ఘనవిజయం సాధించింది. విద్యార్థులు అసాధారణ మార్కులు సాధించి, పాఠశాల కీర్తిని దశదిశలా చాటారు. పాఠశాలకు చెందిన తాటికొండ లక్ష్మీ కార్తికేయన్ 600 మార్కులకు గాను 578 మార్కులు సాధించి, స్కూల్ టాపర్గా నిలిచి సరికొత్త రికార్డు సృష్టించారు. అలాగే ఏండ్రాల మహేష్ 554 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలవగా, మారవేణి జశ్వంత్ 553 మార్కులు సాధించి, తృతీయ స్థానాన్ని దక్కించుకున్నారు.ఈ పాఠశాల నుండి పరీక్షలకు హాజరైన 28 మంది విద్యార్థులలో 15 మంది 500కు పైగా మార్కులు సాధించడం విశేషం. ప్రతి ఇద్దరు విద్యార్థులలో ఒకరు 500 పైచిలుకు మార్కులు సాధించి, విద్యాలయం యొక్క విద్యా ప్రమాణాలను నిరూపించారు. పాఠశాల 100 శాతం ఉత్తీర్ణత సాధించడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ఈ అద్భుత విజయానికి కారకులైన విద్యార్థులను, వారికి వెన్నంటి ఉండి ప్రోత్సహించిన ఉపాధ్యాయ బృందాన్ని మరియు తల్లిదండ్రులను పాఠశాల కరస్పాండెంట్ బద్దం అనంతరెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని స్థిరపడాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నారాయణపూర్లో పౌర హక్కుల దినోత్సవం



గంగాధర, ఏప్రిల్ 30 (ఇంద్ర ప్రభ ) : మండలంలోని నారాయణపూర్ గ్రామంలో గురువారం పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ దీకొండ బాబ లక్ష్మి మధు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ అంబటి రజిత మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 17 ప్రకారం అంటరానితనం నిషేధించబడిందని, దానిని పూర్తిగా నిర్మూలించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని పేర్కొన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరు సమాన హక్కులు కలిగినవారే అని, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి విలువలను పాటిస్తూ కలిసి జీవించాలని సూచించారు. ప్రత్యేకంగా హోటళ్లలో "రెండు గ్లాసుల విధానం" వంటి వివక్షాత్మక చర్యలు, దేవాలయ ప్రవేశంలో అడ్డంకులు సృష్టించడం వంటి చర్యలు చట్ట విరుద్ధమని స్పష్టం చేశారు. ఇలాంటి ఘటనలు ఎక్కడైనా చోటుచేసుకుంటే సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పౌరులు తమ హక్కులు, చట్టాలపై అవగాహన పెంపొందించుకుని బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో అధికారులు పౌర హక్కుల ప్రాముఖ్యత, సామాజిక సమానత్వం, వివక్ష రహిత సమాజ నిర్మాణంపై అవగాహన కల్పించారు. చివరగా సమాజంలో ఐక్యత, సమానత్వం పెంపొందించేందుకు అందరూ కృషి చేయాలని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అంబటి రజిత, ఎంపీడీఓ దమ్మని రాము, ఎస్ఐ వంశీకృష్ణ, ఏపీఎం ఐకేపీ అధికారులు, ఉపాధి హామీ ప్రాజెక్ట్ అధికారి, పోలీస్ సిబ్బంది, ఎంఈఓ కార్యాలయ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, పంచాయతీ సెక్రటరీ, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, అంబేద్కర్ సంఘాల ప్రతినిధులు ప్రవీణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అవగాహన కార్యక్రమం



ఇంద్ర ప్రభ పెగడపల్లి ఏప్రిల్ 30 రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని ఎల్లాపూర్ రైతు వేదికలో నిర్వహించడం జరిగింది ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి పొలాస పరిశోధన స్థానం శాస్త్రవేత్త స్వాతి మరియు దీపికమాట్లాడుతూ మార్కెట్లో డిమాండ్లో ఉన్న వరిరకాల సాగుపై తక్కువ యూరియా వాడకం పంటల మార్పిడి ప్రకృతి వ్యవసాయం నిర్దేశించిన పురుగు తెగుళ్ల కలుపు మందుల వాడకంలో సమగ్ర యాజమాన్య పద్ధతుల గురించి పచ్చిరొట్ట పంటల సాగునేల ఆరోగ్యం వరి పంటకోసిన తర్వాత పంట అవశేషాలు కాల్చకుండా నేలలో కలియదున్నటం వంటి వివిధ అంశాల పై రైతులకు అవగాహన కల్పించటం జరిగింది ఈకార్యక్రమంలో వ్యవసాయ శాఖ ద్వారా అందించే వివిధ రకాల సబ్సిడీ అంశాలు ఆయిల్ పామ్ పంట యొక్క ఆవశ్యకత పంటకు ప్రభుత్వం అందించే సబ్సిడీ గురించి రైతులకు వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో పెగడపల్లి మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్ వ్యవసాయ విస్తరణ అధికారి అక్షయ్ కుమార్ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు

# మధురానగర్లో పేకాట స్థావరంపై దాడి ఆరుగురు అరెస్ట్



గంగాధర, ఏప్రిల్ 29 (ఇంద్ర ప్రభ ) : గంగాధర మండలం మధురానగర్ గ్రామంలో పేకాట ఆడుతున్నారన్న విశ్వసనీయ సమాచారంతో పోలీసులు దాడి చేసి ఆరుగురిని అదుపులోకి తీసుకున్నట్లు గంగాధర ఎస్సై వంశీకృష్ణ తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం, గంగాధర ఎస్సై వంశీకృష్ణ తన సిబ్బందితో కలిసి మధురానగర్ గ్రామంలోని ఓ ఇంటిపై బుధవారం సాయంత్రం నాలుగు గంటలకు ఆకస్మిక దాడి నిర్వహించారు. ఆ సమయంలో ఆరుగురు వ్యక్తులు పేకాట ఆడుతూ కనిపించడంతో వెంటనే వారిని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు.విచారణలో వారు మంగపేట గ్రామానికి చెందిన మల్యాల కొమురయ్య, మహమ్మద్ జాకీర్ హుస్సేన్ , బైరీ కార్తీక్ రెడ్డి , మల్యాల నర్సయ్య మరియు మధురానగర్కు చెందిన కుంచాల ఏడుకొండలు, ముద్రకోల తిరుపతి గా గుర్తించారు.పోలీసులు వారి వద్ద నుంచి పేకాట ముక్కలు మరియు నగదు రూ.15,590 స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి తదుపరి విచారణ కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# మేడే, కార్యక్రమాన్ని విజయవంతం చేయండి::సీఐటీయూ హమాలీల ఆధ్వర్యంలో.... మే డే పోస్టర్ ఆవిష్కరణ



రాజన్నసిరిసిల్ల జిల్లా, ఏప్రిల్ 30,ఇంద్రప్రభ : బోయిన్పల్లి మండల కేంద్రంలో... జరిగే మేడే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, గురువారం రోజున బోయిన్పల్లి మండల కేంద్రములో హమాలి కార్మికుల ఆధ్వర్యంలో సిఐటియు పక్షాన మేడే కరపత్రం విడుదల చేయడం జరిగింది. మే ,ఒకటో తేదీన బోయిన్పల్లి, మండల కేంద్రంలో జరిగే మేడే, జెండా కార్యక్రమానికి అన్ని రంగాల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా సిఐటియు పక్షాన కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గురిజాల శ్రీధర్, హమాలీ సంఘం అధ్యక్షులు, కార్యదర్శి, హమాలి కార్మికులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ రామాంజనేయ ప్రతిష్టాపన మహోత్సవం



వీణవంక ఏప్రిల్ 30 ( ఇంద్రప్రభ ) వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలో బుధవారం శ్రీ రామాంజనేయ స్వామి వారి ఆలయ పునఃప్రతిష్ఠా మహోత్సవాలు అత్యంత వైభవంగా వేద మంత్రాల మధ్య శాస్త్రోక్తంగా దేవదామూర్తులను అలాగే ధ్వజస్తంభం ప్రతిష్టాపన జరిగింది.?అలాగే సీతారాముల కళ్యాణం వైభవంగా జరిగింది.ఈ మహోత్సవాలకు మల్లారెడ్డిపల్లి గ్రామ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు భారీగా తరలివస్తారు. దేవదామూర్తులు మహిళల గ్రామస్తులు దర్శించుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..శాంతి కళ్యాణం,లోక కళ్యాణం కోసం ఈ మహోత్సవ నిర్వహించడం జరుగుతుంది. గ్రామంలోని ప్రజలు పాడిపంటలతో సుఖసంతోషాలతో దేవుని ఆశీస్సులు ఉండాలని ఈ మహోత్సవం జరపడం జరుగుతుందని తెలిపారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి, గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.

# పౌరహక్కుల దినోత్సవం

ఇంద్ర ప్రభ పెగడపల్లి ఏప్రిల్ 30 జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని దీకొండ గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ నామ సురేందర్ రావు ఆర్ఐ జమున పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ జిపిఓ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు




Printed, Published and owned by: BONALA RAMADEVI, Printed at: INDHRA PRABHA Printers, H.No: 5-99, ALGUNOOR, mdl : THIMMAPUR, Dist : KARIMNAGAR,
Published From : 9-9-129/2, Ramnagar, KARIMNAGAR. 505002, (Telangana), APTEL\2011\37901, Editor : BONALA THIRUMAL,Cell: 7386493385, Email : indraprabhaknr@gmail.com,